## 13

### ఆత్మ నివసించు గృహము ...

# వివాహాన్ని కూల్చగల లేదా ఏర్పరచగల - శరీర మరియు ఆత్మీయ జీవన శైలి

### (గలతీయులకు 5:16-26)

గాలివానలు, భూకంపాలు మరియు ఇతర ప్రకృతి విపత్తులవలన వచ్చు భయంకరమైన వినాశాలవలన మనము భయకంపితులౌతుంటాము. ఏది ఏమైనప్పటికి బహుశా దానికి సరిసమానమైన మరొక వినాశకరమైనది కలదు: అది తరతరాలుగా సమాజమును వినాశానికి గురిచేస్తుంది. అదే కుటుంబాల విచ్ఛిన్నత.

అమెరికాలో బహుశ 40 శాతం పైగా మొదటి వివాహములు విడాకులచే మరియు వినాశనకరమైన పర్యావసనాలచే ముగిస్తున్నాయి. అనేక జంటలు కలిసియుండినప్పటికి వారు సంతోషకరమైనవిగా ఉన్నవి. కొంతమంది కేవలము తమ కుటుంబము కొరకో పిల్లల కొరకో, కుటుంబజీవితములోని భారము గుండా వెళ్ళుచున్నారు. దంపతులలో ఎవరు కూడ వారి బంధమును బట్టి సంతోషమును పొందినవారు కారు.

ఈ సమస్యను ఏదైనా గుర్తుచేయగలదా? ఈ సంక్షోభము మానవుడు పరిష్కరించుటలో ఇది అతని సామర్థ్యమునకు మించి ఉన్నది. అయితే దీనికి అవసరమైనదేమనగా దైవిక జోక్యము.

వాస్తవానికి గృహమును గూర్చిన ఈ పాఠములో అదే సారాంశము. సంతోషకరమైన మరియు విజయవంతమైన గృహములు కావాలంటే మనకు పైనుండి - ప్రత్యేకముగా పరిశుద్ధాత్ముని నుండి సహాయము కావలెను. మన పాఠము కొరకైన వాక్యభాగము గలతీయులకు 5:16-26:

> నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము **ఆత్మ**కును **ఆత్మ** శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేమిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. మీరు **ఆత్మ**చేత నడిపింపబడినయెడల ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు. శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము. విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మునుపు చెప్పినప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను. అయితే **ఆత్మ** ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము. ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు. క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు.

మనము **ఆత్మ** ననుసరించి జీవించువారమైతిమా **ఆత్మ**ను అనుసరించి క్రమముగా నడుచుకొందము. ఒకరినొకరము వివాదమునకు రేపకయు, ఒకరియందొకరము అసూయ పడకయు వృథాగా అతిశయపడకయు ఉందము.

మన ప్రాథమిక ఉపోద్ఘాతము ఈ క్రింది విధముగా చెప్పబడింది: కుటుంబములోని ప్రజలు అనగా – తండ్రి, తల్లి మరియు పిల్లలు – పరిశుద్ధాత్మ ద్వారా పరిపాలించబడిన గృహము ఆత్మ ఫలములను ఫలించు కుటుంబానికి మరియు దేవునికి సంతోషకరమైనదిగా ఉంటుంది.

"విజయవంతమైన గృహమని" అనుటలో అర్థమేమి? మనకు అర్థమయ్యేరీతిగా మన లక్ష్యాలకు లేదా ప్రమాణాలకు తగిన విధముగా ఒక విజయవంతమైన గృహాన్ని ఈ విధముగా నిర్వచించుదాం: (1) దేవునికి ఇష్టమైన గృహము. (2) భార్యభర్తలు వారు జీవించినంతకాలము లేదా వారిలో ఎవరో ఒకరు మరణించు పర్యంతము వారు ఒకరితో ఒకరు కలిసియుండాలి, వారి మధ్య విడాకులనేవి సంభవించరాదు. (3) కుటుంబములోని వారి సభ్యుల మధ్య సంతోషము, సంతృప్తి మరియు వ్యక్తిగత పరిపూర్ణత మొదలైనవి కనుగొన్నప్పుడే అది సంతోషకరమైన కుంటుంబము. కొంతమంది జంటలు విడాకులను నిరోధించినప్పటికి వారి వివాహము విరోధాల గొడవలతో చీలిపోతాయి. మన నిర్వచనము ప్రకారము వారి గృహాలు వాస్తవానికి సంతోషకరమైనవి కావు. (4) గృహాలనుండి క్రైస్తవ్యము ప్రకాశించును.

ఈ పాఠములోని ఈ నాలుగు నిర్వచనాలు ప్రతి గృహానికి అన్వయింపదగినవి. కొన్ని గృహాలు విడాకుల ద్వారా గాని లేదా మరణంవలన గాని ఇప్పటికే విడిపోయాయి. మరి కొన్ని గృహాలలో కేవలము ఒక్కరు మాత్రమే జీవిస్తున్నారు. అటువంటి సందర్భాలలో విడాకులను ఎట్లు నిరోధించాలి, మరియు వివాహ భాగస్వామితో ఎలా సంతోషముగా ఉండాలి అనే సూచనలు అలా ఒంటరిగా ఉన్నవారికి వర్తించవు. ఏది ఏమైనప్పటికి, ఒక గృహము దేవునిని సంతోషపరచుట మరియు క్రైస్తవ్యము వ్యాప్తిచెందదానికి కేంద్రబిందువుగా ఎట్లు మారగలదో తెలుపునటువంటి సూచనలు, సలహాలు ఎల్లప్పుడు అనవసరం కానేరవు. భార్య భర్తలు ఎవరో ఒకరు ఉన్ననూ, క్రొత్తగా పెండ్లిచేసుకొన్ననూ, విడాకులు పొందిననూ, ఎదిగిన పిల్లలు కలిగి వివాహము చేసుకొన్ననూ, ఇంటికి దూరముగా ఉంటున్నవారును, తన సహజీవనిని కోల్పోయి ఒంటరిగా ఉన్ననూ, ఆమె లేక అతని గృహం ద్వార క్రీస్తు లోకాన్ని ఆశీర్వదించునట్లు ఎల్లప్పుడు ఒక సాధనముగా ఉండవలెను.

మన గృహాల పైన చెప్పబడిన నాలుగు లక్షణాలను లేదా ప్రమాణాలకు ఎట్లు సరిపడగలదో ఈ పాఠము ప్రత్యేకించి చూపుచున్నది. గృహములోని వారు గలతీయులకు 5:22–23 లోని ఫలాలను గనుక ఫలించగలిగితే విజయమనేది సాధ్యమే.

మనము చర్చించుటకు ముందు, ఆత్మ ఫలముల యొక్క వేరు వేరు స్వభావాలను అన్వయించుటకు ముందు; మనము మరలా ఒక్కసారి ఈ వాక్యభాగమును చదువుకొని *వ్యక్తిగతంగా* ప్రతి ఒక్కరికి ఇది ఎట్లు అన్వయించదగినదో ప్రశ్నించుకొనవలెను. రెండు జీవన విధానాలను అందించుచున్నది – శరీరానుసారంగా మరియు ఆత్మానుసారముగా జీవించుట. ఈ రెండు జీవన విధానాలలో ఏదో ఒకదానిని ఎన్నిక చేసుకొనుట మీద ఒక వివాహం కూలిపోవడం లేక వివాహం కట్టడం ఆధారపడియుంటుంది.

## వాక్యభాగం యొక్క అర్థమేమి

### సందర్భం

అబద్ధ బోధకులు గలతీ సంఘములోనికి ప్రవేశించి అన్యజనులైన క్రైస్తవులు ధర్మశాస్త్రమును – క్రైస్తవులు సున్నతిని పాటించాలని బోధించుచున్నట్లుగా పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో తెలియజేశాడు.

అబద్ధ బోధకులను ఖండిస్తూ గలతీయులు ధర్మశాస్త్రమునుండి విముక్తి పొందారని పౌలు బోధించాడు. వారు క్రీస్తునందు ఇప్పుడు స్వతంత్రులు (గలతీయులకు 5:1)! ఏది ఏమైనప్పటికి, తన పాఠకులు కొంతమంది వారు ధర్మశాస్త్రమునుండి విముక్తి పొంది స్వతంత్రులైయున్నారు కాబట్టి వారు తమకు ఇష్టము వచ్చినట్లు జీవించవచ్చునని వారిపై నిర్భందమేమియు లేదని అనుకొంటారని ముందుగా గ్రహించాడు; వారి యొక్క స్వాతంత్ర్యము నిర్భందము లేనిది కాదని వారు తెలుకోవాలని పౌలు కోరుకున్నాడు. వారు తమ స్వాతంత్ర్యమును పాపము చేయుటకు ఉత్తరవుగా తీసుకొనరాదు (5:13); కాని వారు ప్రేమయనే నియమానికి బద్ధులై యుండవలెను (5:14).

### ఆజ్ఞ

అయితే మనమెట్లు ప్రేమకు కట్టుబడి బద్దులమై యుండవలసిన వారైయున్నాము? పౌలు యొక్క ఆజ్ఞ ప్రకారము గలతీ క్రైస్తవులు "ఆత్మానుసాంగా నడుచుకోవాలి [లేక జీవించాలి]" "శరీర కార్యములను జరిగించరాదు" (5:16).

### పోరాటం

"ఆత్మ" మరియు "శరీరము" అనే రెండు మాటలు కూడ వివాదాస్పదమైన నియమాలను అందించుచున్నాయి. అవి ఎప్పుడును ఒక దానితో ఒకటి విభేదించుకుంటాయి. మరియు ఒక వ్యక్తితో అవి ఎల్లప్పుడు కూడ పోరాడతాయి. పౌలు దీనిని రోమీయులకు 7:23లో "అంతరంగ పోరాటముతో" పోల్చుచున్నాడు: "వేరొక నియమము నా అవయవములలో ఉన్నట్టు కనబడుచున్నది. అది నా మనస్సునందున్న ధర్మశాస్త్రముతో పోరాడుచు నా అవయవములలోనున్న పాపనియమమునకు నన్ను చెరపట్టి లోబరచుకొనుచున్నది."

ఈ అంతరంగ పోరాటమును గూర్చి మనము రెండు విషయములను ఖచ్చితముగా అర్థము చేసుకోవాలి. (1) ఆ  ది క్రైస్తవులను సవాలు చేస్తునే ఉంటుంది. మనము క్రైస్తవులమైయున్నాము కాబట్టి శోధనలనుండి విముక్తి పొందియున్నామని అనుకొనరాదు. ఇంకను, మనము క్రైస్తవులముగా, క్రైస్తవులు కాని వారికంటే మనం మేలైనవారము, ఎందుకనగా క్రైస్తవులు క్రైస్తవ జీవితమును జీవించుటలో సహాయమును కలిగియున్నారు. అట్టి సహాయము పరిశుద్ధాత్మనుండి వచ్చునది. (2) ఆత్మ మరియు శరీరమనే నియమాలు శరీరములో ఎల్లప్పుడు ఉన్నప్పటికి – ఒకడు తన వ్యక్తిగతమైన జీవితములో ముందుండుటకు ప్రయత్నిస్తాడు. అనేకమైన ప్రభావములు అతనిపై ఉండవచ్చు కాని ఒకడు ఖచ్చితముగా ప్రాముఖ్యమైనవాడై యుండును. కాబట్టి మనము శరీరమూలముగా జీవిస్తున్నామా లేదా ఆత్మ మూలముగా జీవిస్తున్నామా అని తెలుసుకొనుట సాధ్యము.

**వ్యత్యాసము**

దానిని సాధ్యపరచే సూచనలు ఏవి? పౌలు సమాధానమిస్తు, శరీరానుసారమైన జీవన శైలికి మరియు ఆత్మానుసారమైన జీవన శైలికి మధ్య ఉన్న వ్యత్యాసమును తెలుపుతు జవాబిచ్చాడు.

*సంఖ్యలోను వ్యత్యాసము కలదు.* శరీరానుసారమైన జీవితము యొక్క జీవన విధానము శరీరము యొక్క "క్రియల మూలముగా" (బహు వచనం) (గలతీయులకు 5:19), తెలియజేయబడుచుండగా అదే సమయంలో ఆత్మాను సారమైన జీవితము యొక్క జీవన విధానము దాని యొక్క "ఫలము" (ఏకవచనం) మూలముగా తెలియబడును. పౌలుచే చెప్పబడిన ఆత్మ యొక్క తొమ్మిది లక్షణాలు ఆత్మ యొక్క "ఫలములు" కావు కాని అవి "ఆత్మ ఫలము" యొక్క వివిధ రూపములై ఉండవచ్చు. బహుశ, పౌలు వాటన్నిటిని నొక్కి చెప్పాలని ఉద్దేశించాడు. ప్రతి క్రైస్తవుడు ఈ గుణలక్షణాలను కలిగియుండాలని మరియు వాటిని కలిగియుండని వాడు ఆత్మ ఫలములను ఫలింపలేదని చెప్పుచుండి యుండవచ్చు.

*రెండు జీవన విధానాల పుట్టుపూర్వోత్తరాలలో వ్యత్యాసం కలదు.* శరీరానుసారమైన జీవన విధానము ఎక్కడ ఆవిర్భవించింది.? అది శరీరములోనే జన్మించింది! మరో విధంగా చెప్పాలంటే, అది మనతోనే ప్రారంభిస్తుంది. శరీరము యొక్క క్రియలకు మనము పూర్తి భాధ్యతను అంగీకరించవలసినవారమై యున్నాము.

ఆత్మానుసారమైన జీవన విధానము ఎక్కడ ఆవిర్భవించింది? పరిశుద్ధాత్మునితో? ఇట్టి జీవన విధానము పరలోక సంబంధమైన ప్రారంభమును కలిగియుంది.

పరిశుద్ధాత్ముడు ఇట్టి ఫలమును ఎట్లు ఫలింపజేయుటలేదు? ఆయన ఎదో అద్భుతమైన రీతిలో మన జీవితములో ఫలములను ఫలింపజేయుటలేదు. అద్భుతాల కాలము (అట్టివి నూతన నిబంధన కాలములో చేయబడ్డాయి) ముగిసింది. కాని పరిశుద్ధాత్ముడు మన జీవితములో రెండు విధాలుగా ఫలములను ఫలింపజేయుచున్నాడు. మొదటిగా, ఆయన మనలో నివసించుచు మనము ఆత్మీయంగా ఎదుగునట్లు మనకు సహకరించుచున్నాడు. రెండవదిగా, ప్రేరేపించబడిన దేవుని వాక్యము ద్వారా ఆయన మనలను ప్రభావితము చేయచూ, ఆయన మనలో ఫలములను ఫలింపజేయుచున్నాడు. ఈ రెండు ఆలోచనల మధ్య విభేదమేమియు లేదు. మనము దేవుని యొక్క వాక్యము చదువుచున్నకొలది మరియు లోబడుచున్నకొలది మనము పరిశుద్ధాత్ముని ద్వారా మరింతగా ప్రభావితము చేయబడుచున్నాము మరియు మనము ఆత్మీయంగా ఎదుగుచున్నాము. ఈ మధ్యలో మనలోని పరిశుద్ధాత్ముడు మనలను బలపరచి ప్రోత్సహించుచూ మరియు మనము మరింతగా ఎదుగునట్లుగా సహకరించును. మనము ఆత్మీయముగా ఎదుగుటను బట్టి మనము పరిశుద్ధాత్మునిచే ప్రేరేపించబడిన వాక్యమునకు లోబడుచూ మరింతగా ఆత్మీయంగా ఎదుగుటను కొనసాగించుదము. వాక్య ప్రభావంవలన మనలో నివసించు ఆత్మ మనలను బలపరచుటను మనం చూడగలం మరియు మనలో నివసించు ఆత్మ దేవుని వాక్యం వైపుకు నిరంతరం తిరుగునట్లు ప్రోత్సహించును.

అయినప్పటికి గమనించవలసిన ప్రాముఖ్యమైన విషయమేమనగా, మన సహకారములేనిదే పరిశద్ధాత్మ మనలో ఈ ఫలమును ఫలింపజేయలేదు. ఫలమును ఫలించుటలో మనమందరము కలిసి నిశ్చేష్టులం కాము. "ఆత్మాను సారముగా నడువుడి" అని పౌలు ఆజ్ఞాపించాడు (5:16, 25). మనము తప్పక నడువవలెను! వాస్తవానికి

పరిశుద్ధాత్ముడు మనలో ఫలములను ఫలింపజేయుచు, కాని ఆయన మనలను ప్రభావితం చేయుటకు మనము అనుమతించుటవలెనే వాటిని మన జీవితములో ఫలింపజేయును.

*రెండు రకాల జీవన విధానాల గుణలక్షణాలలో కూడ వ్యత్యాసము కలదు.* పౌలు మొదటి శరీరసంబంధమైన జీవన విధానాన్ని వర్ణించాడు (5:19–21). శరీరము యొక్క క్రియలు ఈ క్రింది ఐదు శీర్షికలతో వర్ణించవచ్చును: (1) భోగేచ్ఛలతో కూడిన పాపములు, (2) తప్పుడు మతం గురించిన పాపాలు, (3) స్వభావమునకు సంబంధించిన పాపములు, (4) విభజించు పాపములు, మరియు (5) అతివ్యామోహానికి చెందిన పాపములు.

**భోగేచ్ఛలతో కూడిన పాపములు:**

- NASB - జారత్వము, అపవిత్రత, సుఖభోగేచ్ఛ.
- NIV - లైంగిక వ్యభిచారము, అపవిత్రత, బహుభార్యత్వము.
- KJV - వ్యభిచారము, జారత్వము, అపరిశుద్ధత, కామవాంఛ.
- RSV - జారత్వము, అపవిత్రత, అక్రమ సంతానము.

**తప్పుడు మతం గురించిన పాపములు:**

- NASB - విగ్రహారాధన, గారడి.
- NIV - విగ్రహరాధన, మంత్రవిద్య.
- KJV - విగ్రహరాధన, మంత్రవిద్య.
- RSV - విగ్రహరాధన, గారడి.

**స్వభావమునకు సంబంధించిన పాపములు:**

- NASB - విరోధము, కలహం, అసూయ, కోపమును వెళ్ళగ్రకుట.
- NIV - ద్వేషం, అసమ్మతి, అసూయ, కోపోద్రేకము.
- KJV - ద్వేషం, అంతరభేదము, పోటితత్వము, ఉగ్రత.
- RSV - శత్రుత్వము, విరోధము, అసూయ, కోపము.

**విభజించు పాపములు:**

- NASB - వివాదాలు, విభేదము, ముఠాతగాదాలు, అసూయపడుట.
- NIV - స్వార్థపరమైన లక్ష్యం, విభేదము, ముఠాతగాదాలు, అసూయ.
- KJV - కలహం, తిరుగుబాటుతనం, మత విరోధం, అసూయ, హత్య.
- RSV - స్వార్థం, విభేదం, ప్రతిపక్ష ఆత్మ, అసూయ.

**అతివ్యామోహానికి చెందిన పాపములు:**

- NASB - త్రాగుబోతుతనము, విందులు ఇలాంటివి.
- NIV - (త్రాగుబోతుతనము, పోకిరి ఆటలు అటువంటివి.
- KJV - త్రాగుబోతుతనము, తినుచూ త్రాగుచు మత్తులగుట అటువంటివి.
- RSV - త్రాగుబోతుతనము, విందులవంటివి.

పౌలు ఎవరిని వర్ణించుచున్నాడు? లోకసంబంధినా! ఆ పట్టిక మనలను గూర్చి కాని మనకు తెలిసిన వారిని గూర్చికాని ఎన్నడు వర్ణించదనే ముగింపునకు ముందు ఈ గుణ లక్షణాలను గూర్చి ఒక సారి ఆలోచించుదాం. ప్రజలు కొన్ని సార్లు ఈ క్రింది ప్రతిపాదనలను చేస్తుంటారు:

*త్రాగుబోతును గూర్చి* – "నేను అంతగా త్రాగను. అప్పుడప్పుడు త్రాగుతాను కాని తరచుగా త్రాగను."

*స్వార్థము, గొడవలు, అసూయలను గూర్చి* – "నేను ఎల్లప్పుడు నాదే చెల్లాలని పంతము పట్టించుకోను కాని ఎవరు అన్యాయముగా నాకు రావలసిన ప్రయోజనాలను తీసుకోనివ్వను! నేను అర్హుడైనవాటిని నేను పొందాలి!" "ఈ గొడవకు నేను కారణము కాదు; ఆమె దీనిని ప్రారంభించింది!" అని అంటారు.

*ద్వేషం, ఈర్ష్య, లేదా కోపమును గూర్చి – "ఆయన నాకు అది చేసినప్పుడు ఖచ్చితముగా నేనేమనుకొన్నానో ఆయనకు చెప్పాను. అతడు ఇక తిరిగి ఎప్పుడు నాకు అలా చేయడు!"; "అలాంటివారు నా చుట్టూ ఎందుకు ఉండాలి? నేను దాని సహించలేను!"*

*అబద్ధ మతమును లేదా విశ్వాసమును గూర్చి*–"నేను చర్చికి వెళ్ళాల్సిన అవసరంలేదు; మతాన్ని గూర్చి నాకు ఒక సొంత అవగాహన ఉంది"; "ఒక మనిషి జీవించినంత కాలము సరిగా ఉంటే అతడు పరలోకానికి వెళ్తాడు."

*జారత్వము లేక వ్యభిచారమును గూర్చి* – "నీవు అందరిలో కలివిడిగా ఉండరాదు, కాని వివాహమునకు వెలుపల నీవు ఎవరితోనైన సన్నిహితముగా మెలగుట సరియైనదే. ఒక వేళ నీవు నిజముగా ప్రేమలో ఉన్నట్టయితే బూతు అనేది అనైతికమని భావించకుండుటలో తప్పేమి? అనేది ఎవరిని బాధపెట్టదు."

మనం ఇలాంటి మాటలను విన్నప్పుడు – లేదా ఇలాంటి మాటలు చెప్పినప్పుడు అవి శరీరసంబంధమైన జీవన విధానానికి సాక్ష్యము. అటువంటి మాటలలో తెలుపబడిన వైఖరిని సగటు లోక సంబంధికుడైన మనుష్యుని ("లోక పురుషుని") వాస్తవిక స్వభావమును బయలుపరుస్తుంది. మనమందరము కూడ అటువంటి స్వభావమును అభివృద్ధి చేసుకొనుటను నిరోధించాలి.

దీనికి వ్యతిరేకముగా, ఆత్మానుసారమైన జీవన విధానము యొక్క గుణలక్షణాలు ప్రేమ, సంతోషము, సమాధానము, సహనము, దయ, మంచితనము, విశ్వాసము, సాధుతత్వము, మరియు ఆత్మ నిగ్రహణ (5:22, 23). ఏ విధముగానైతే శరీరక్రియలు లోక సంబంధమైన మనుష్యుని గూర్చి తెలుపుచున్నాయో అదేవిధముగా, ఆత్మ ఫలములు కూడ పరిశుద్ధాత్మ యొక్క ప్రభావం క్రింది ఉన్నవాని గుణలక్షణాలను తెలుపుతాయి, క్రైస్తవుడు ఈ ఫలమును ఫలిస్తుండగా, అతడు ప్రేమించువాడును, సమాధానపూరితమైన వాడును, ధీర్ఘశాంతుడును, సాధువు, మంచితనము, మరియు విశ్వాసనీయ మరియు ఆత్మ నిగ్రహము కలవాడగును.

*రెండు జీవన విధానాలవలననైన పర్యావసానాలలో కూడ వ్యత్యాసము కలదు.* ఎవరైతే

శరీరక్రియలను జరిగించుచున్నారో "వారు పరలోకమును స్వతంత్రించుకొనరు" (5:21). పౌలు రాజ్యము యొక్క నిత్యత్వమును గూర్చి మాట్లాడుచున్నాడు (చూడు 1 పేతురు 1:11); వేరొక మాటలలో చెప్పాలంటే, మారుమనస్సు లేకుండా, ఇలాంటి క్రియలను జరిగించువారు పరలోకమునకు వెళ్ళరు. కాబట్టి పరస్పరంగా దీనిని బట్టి ఆత్మానుసారముగా జీవించువారు నిత్యరాజ్యమును అనుభవించుదురు. "ఆత్మ ఫలములకు" ప్రతిగా వేరొక "ధర్మశాస్త్రము" లేదని పౌలు చెప్పాడు. ఈ ఫలములను ఫలించువారికి ఎటువంటి శిక్ష అవసరంలేదు. మనము ఎంచుకొనే జీవన విధానము మనము నిత్యత్వమును ఎక్కడ గడుపుతామో నిర్ణయిస్తుంది!

## ఈ పాఠము గృహానికి ఎలా అన్వయించబడింది

గృహములోని వ్యక్తుల స్వభావము యొక్క ప్రాముఖ్యతను గూర్చి ప్రత్యేకపరచి చూపడానికి ఉపయోగిస్తూ ఈ పాఠమును గృహానికి అన్వయించవచ్చును. వాస్తవంగా క్రైస్తవ గృహమనగానేమి – క్రైస్తవులు అనగా క్రైస్తవులైన వారు నిజముగా పరిశుద్ధాత్మ యొక్క నివాసమును తమలోగలవారు. ఇటువంటి వారి ద్వార ఏర్పడునదే క్రైస్తవుని గృహము. ఎక్కువ శాతం విజయవంతమైన గృహాలు క్రైస్తవులుగా జీవించినవారిచే మరియు తమలో పరశుద్ధాత్మ ఫలములను ఫలించడానికి అనుమతించే వారిచే ఏర్పాటు చేయబడినవి.

మనము పేరుకు మాత్రమే క్రైస్తవులముగా ఉండకూడదు, మన జీవన విధానములో కూడ క్రైస్తవులముగా ఉండాలి. పౌలు ఆ విషయాన్ని 5:25లో ఇలా చెప్పుచున్నాడు: "మనము ఆత్మ ననుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము." మనం ఆత్మవలన జీవిస్తున్నామా? అవును, ఆత్మ మనలను సజీవులునుగా చేసింది! పరిశుద్ధాత్ముడు చేసిన దానిని బట్టి మనము క్రైస్తవులమైతిమి. అయితే ఆత్మానుసారముగా నడుచుకొందుము. మనము క్రైస్తవులమైతే, ఆ రీతిగా వ్యవహరిద్దాము!

మనము ఆత్మఫలములను ఫలియించిననూ ఫలియించక పోయిననూ అది ఎట్లు మన గృహములను ప్రభావితము చేయును? మనము ముందుగానే చెప్పినట్లు ఆత్మానుసారమైన మరియు శరీరానుసారమైన జీవన విధానములు ఒక గృహమును నిర్మించగలవు లేదా కూల్చగలవు అని చెప్పుచూ మనము మన పాఠమును ప్రారంభించాము. భార్యగాని భర్తగాని వ్యభిచారము చేసినా అసూయపరులైన, తాగుబోతులైన, స్వార్థపరులైన, లేదా శరీరము యొక్క క్రియలను మూలముగా అపరాధులైనను వారు వివాహాన్ని ముక్కలుగా చేసుకొందురు. ఇంకొక వైపు ఆత్మ ఫలములు వివాహాన్ని బలమైనదిగా చేయును: భర్త యొక్క జీవన శైలి శరీర క్రియల కంటే ఆత్మ ఫలముల స్వభావంగలదైతే వివాహము చాలా కాలము నిలుచును. అదేవిధముగా, భార్య యొక్క జీవన విధానము ఆత్మ ఫలములను ప్రతిబింబించకుంటే వివాహము కూలిపోవును.

విజయవంతమైన వివాహానికి లేదా సంతోషకరమైన గృహానికి మూలము మనమే. "నేను ఏ జీవన విధానాన్ని అవలంభించుచున్నాను?" అని మనలో ప్రతిఒక్కరు ప్రశ్నించుకోవాలి.

## ముగింపు

నేను నా భార్య Sharlotte మరియు Paul Faulkner and Carl Brecheen ఏర్పాటు చేసిన వివాహము సెమినార్ కార్యక్రామానికి వెళ్ళాము. ఆ సెమినార్ కార్యక్రమములో మొదటి

పాఠములోని అంశం; వివాహపు జంట స్థిరముగా వివాహమును కొనసాగించాలంటే వారు ఆత్మీయంగా ఎదుగుచుండాలని తెలియజేయుటను బట్టి నేను ఎంతగానో సంతోషించాను. అనేక వచనాలు చర్చించబడ్డాయి - 2 పేతురు 1:5-7, ఏడు క్రైస్తవ కృపలను గూర్చి పేర్కొనుచున్నది: నైతిక ప్రవీణత, జ్ఞానం, ఆశానిగ్రహం, సహనం, భక్తి, సహోదర ప్రేమ మరియు దయ.

వెంటనే, ప్రసంగికుడు, "మనము ఇటువంటి మనుష్యులమైతే, మనము మన వివాహములో మంచిగా కొనసాగుతాము" అని చెప్పినట్లు నాకు గుర్తుంది. నేను ఈ ఆలోచననూ నా పూర్ణహృదయముతో అంగీకరించి అభినందించాను. అన్నిటికంటే పైగా విజయవంతమైన వివాహాన్ని కలిగియుండటానికి గృహములోని ప్రతి ఒక్క వ్యక్తి క్రైస్తవునిగా ఉంటూ, ఆమె లేదా అతను తన శక్తి మేరకు విశ్వాసముతో ప్రభువును సేవించుచుండవలెను.

వివాహములో సమస్యలనేవి తలెత్తుతాయి. వాటిని పరిష్కరించుకోవాలి లేదా కొంతకాలము గృహమనేది సంతోషమునకు దూరమై ఒత్తిడికి లోనవుతుంది. కొన్ని సందర్భాలలో ఒత్తిడి అధిగమించడానికి నిపుణుల సలహాలు అవసరమైయున్నవి. మన జీవితములోని పరిస్థితులనేవి అనుకోకుండా వచ్చేవి, కాని ఒకటి మాత్రము నిజము: గృహములోని ప్రతి ఒక్కరు తమ జీవితంలోనికి స్వీకరించి, మనలో ఆత్మ ఫలములు ఫలించేలా చేయుటయే ఒక సంతోషకరమైన గృహానికి ఆరంభమై ఉంది.